క్లుప్తంగా

ఉద్యోగోన్నతి పత్రాలు అందజేత

మణుగూరురూరల్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా ఓసీ2లో పని చేస్తున్న 63 మంది ఉద్యోగులకు నూతన సంవత్సరం సందర్భంగా సర్వీస్‌లింక్డ్ ప్రమోషన్ (ఎస్ఎల్‌పీ) పత్రాలను గని యాజమాన్యం ఆధ్వర్యంలో సోమవారం పీకేఓసీ ప్రాజెక్ట్ మేనేజర్ ఎం.రాముడు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ బొగ్గు గని కార్మికుల వేతన ఒప్పందం ప్రకారం ఒక పదోన్నతి ఇచ్చిన తర్వాత ఎనిమిది సంవత్సరాల సర్వీస్ ప్రామాణికంగా సర్వీస్‌లింక్డ్ ప్రమోషన్ పత్రాలను ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం పదోన్నతి పొందిన ఉద్యోగులకు ఆయన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ పీఓ మధార్‌సాహెబ్, అధికారులు జి.శంకర్, నాగేంద్ర, బి.బాబ్జీ, కృష్ణమూర్తి, ఆఫీస్ సూపరింటెండెంట్ మధు, సూపర్‌వైజర్లు రాజేశ్వరరావు, శ్రీనివాస్, పర్సనల్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

టీఎల్ఎం మేళాను విజయవంతం చేయండి

దమ్మపేట: మండల కేంద్రంలో నిర్వహించే బోధన అభ్యసన సామగ్రి మేళా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల విద్యాశాఖ అధికారిని కీసర లక్ష్మి కోరారు. సోమవారం మండల కేంద్రంలో టీఎల్ఎం మేళా సన్నాహక సమావేశాన్ని మండల విద్యా వనరుల కేంద్రంలో నిర్వహించారు. సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ.. నేడు దమ్మపేట గ్రామంలోని స్థానిక గిరిజన గురుకుల పాఠశాలలో ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసీ కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న టీఎల్ఎం మేళాకు ముఖ్య అతిథులు, ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరై, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జగపతి, మస్తాన్‌వలీ, పద్మావతి, కుర్సం రామారావు, సీఆర్పీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు

అన్నపురెడ్డిపల్లి: మండలంలో రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, గుంపెన పీఏసీఎస్ చైర్మన్ బోయినపల్లి సుధాకర్ తెలిపారు. మండలంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల వద్ద నుంచి ఇప్పటి వరకు 55 వేల క్వింటాల ధాన్యాన్ని కొలుగోలు చేశామన్నారు. ప్రభుత్వం రైతులకు ఇస్తున్న రైతుబంధు నగదును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ సున్నం వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు బిస్కెట్లు పంపిణీ

భద్రాచలంఅర్బన్: భద్రాచలంలో సోమవారం జరిగిన ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు వచ్చిన భక్తులకు పట్టణంలోని పాత సూపర్ బజార్ సెంటర్‌లో తెలంగాణ రాష్ట్ర గవర్నమెంట్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భద్రాచలం శాఖ వారు బిస్కెట్లు, తాగునీరు పంపిణీ చేశారు. సంఘం అధ్యక్షుడు జి.భూషణరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యంఏ ఖాదర్, ఎస్.జి.తులసిదాసు, కె.మాణిక్య కుమారి, జి.భూపతిరావు, జి. వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి నిరవధిక సమ్మె

భద్రాచలంఅర్బన్: గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న కళాశాల అనుబంధ పోస్టు మెట్రిక్ హాస్టల్స్‌లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులు నేటి నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నారు. తమకు రావాల్సిన 22 నెలల బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ గతేడాది డిసెంబర్ 13న అధికారులకు సమ్మె నోటీసులు అందజేశారు. అధికారులు, ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో సమ్మెకు దిగుతున్నట్లు యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బ్రహ్మచారి, హీరాలాల్లు తెలిపారు. సోమవారం భద్రాచలంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సమావేశంలో సీఐటీయూ పట్టణ నాయకులు నాగరాజు, కె.లక్ష్మి, సుభద్ర, శ్రీను, భద్రమ్మ, జయలక్ష్మి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

3 నుంచి సంఘర్ష యాత్ర

భద్రాచలంఅర్బన్: రవాణా రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, 2019 మోటార్ వెహికిల్ చట్టాన్ని సవరించాలని కోరుతూ ఈ నెల 3 నుంచి 11వ తేదీ వరకు రవాణా రంగ కార్మికుల సంఘర్ష యాత్ర జరుగనున్నట్లు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మచారి తెలిపారు. ఈ మేరకు సోమవారం యాత్ర జయప్రదం కోరుతూ ఆటో అడ్డాల వద్ద కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో జరిగే ఈ యాత్రను జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నకిరికంటి నాగరాజు, జి.లక్ష్మీకాంత్, ఆటో యూనియన్ నాయకులు వెంకట్రావు, రవీందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముక్కోటి వేడుకలు

- ఆలయాల్లో ఉత్తరద్వారం మీదుగా స్వామి దర్శనం
- పురవీధుల్లో ఉత్సవమూర్తుల ఊరేగింపు
- తరలివచ్చిన భక్త జనం



అన్నపురెడ్డిపల్లి: ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనం ఇస్తున్న వేంకటేశ్వరుడు



దుమ్ముగూడెం: పర్ణశాల వీధుల్లో ఊరేగింపుగా వస్తున్న ఉత్సవమూర్తులు

అన్నపురెడ్డిపల్లి: మండలంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి వారు ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని సోమవారం భక్తులకు ఉత్తర ద్వారం నుంచి దర్శనం ఇచ్చారు. సంవత్సరంలో ఒక్కరోజు మాత్రమే తెరుచుకొనే ఉత్తర ద్వారం నుంచి స్వామిని దర్శించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఉత్తర ద్వార దర్శనం అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను గ్రామాల్లోని పుర వీధుల్లో ఊరేగించారు. స్వామి వారిని తహసీల్దార్ భద్రకాళి దంపతులు, ఆలయ మేనేజర్ రమణ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. బాలాజీ మాలలు వేసుకున్న భక్తులు తమ మాలలను స్వామి వారికి సమర్పించారు.

పర్ణశాల రామయ్య...

దుమ్ముగూడెం: ముక్కోటి వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఉత్తరద్వార దర్శనమిచ్చారు. ఉత్సవర్లకు తిరుమంజనము పట్టు వస్త్రాలంకరణ అనంతరం ఉత్తర ద్వారం గుండా స్వామివారు గరుడ వాహనంపై ఐదు గంటలకు ఉభక్తులకు దర్శనం అందించారు. వైకుంఠ ద్వారం ద్వారా స్వామివారిని చూడటం వల్ల కలిగే ఫలితం అర్చక స్వాములు భక్తులకు తెలియజేశారు. పర్ణశాల పురవీధుల గుండా ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. గత రెండేళ్లుగా కరోనా నేపథ్యంలో భక్తుల హాజరు తక్కువగా ఉండగా.. ఈ ఏడాది భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ చంద్రమౌళి, ఎంపీఓ ముత్యాలరావు, సీఐ దోమల రమేష్, సర్పంచ్ తెల్లం వరలక్ష్మి దంపతులు, జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఆలయ ఏఈఓ భవాని రామకృష్ణ, సూపరింటెండెంట్ కిషోర్, ఆలయ ఇన్‌చార్జ్ చంటి, ఆర్ఐలు ఆదినారాయణ, లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపాడు: ముక్కోటి ఏకాదశిని మండలంలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సోమవారం మండలంలోని ఆలయాల్లో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో ఆలయాల్లో పూజలు చేశారు. నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలోని రామాలయంలో వైకుంఠ ఉత్తర ద్వార దర్శనంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు.

చంద్రుగొండ: మండలంలో ముక్కోటి ఏకాదశి సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఉత్తర ద్వారం నుండి స్వామి వారి దర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి బోడెం వెంకన్నశాస్త్రీ పాల్గొన్నారు.

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని అహోబిల మఠంలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి సన్నిధిలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు సోమవారం వైభవంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ చైతన్య స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో వేద పండితులు శ్రీనివాసశర్మ, శ్రీధర్ స్వామి, వర్షిత్ స్వామి, నరసింహా సేవా వాహిని సభ్యులు పాల్గొన్నారు.

ములకలపల్లి: ముక్కోటి పర్వదిన్నాన్ని మండలవ్యాప్తంగా అలయాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మూలవిరాట్‌లను ప్రత్యేకంగా అలంరించారు. దేవాలయాల్లో శాస్త్రోక్తంగా పూజలు చేశారు. తెల్లవారుజామునే ఉత్తరద్వారంలో స్వామివారిని దర్శించిన భక్తులు తన్మయత్వంలో మునిగిపోయారు.

బస్సులు లేక భక్తుల ఇబ్బందులు



బస్సులు లేకపోవడంతో ఖాళీగా ఉన్న ప్లాట్‌ఫామ్‌లు

భద్రాచలంటౌన్: భద్రాచలం రామయ్య దర్శనానికి వచ్చిన భక్తులు తిరుగు ప్రయాణంలో ఆర్టీసీ బస్సులు సమయానికి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో ముక్కోటి వేడుకల్లో భాగంగా సోమవారం నిర్వహించిన ఉత్తర ద్వారంలో రామయ్యను దర్శించుకునేందుకు భక్తులు సుదూర ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చారు. దీంతో ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులతో రద్దీగా మారింది. ఆర్టీసీ అధికారులు మాత్రం భక్తుల రద్దీకి అనుగుణంగా బస్సులను నడపడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలు వినిపించాయి. దీంతో ప్రయాణికులు గంటల తరబడి బస్టాండ్‌లో బస్సుల కోసం నిరీక్షించాల్సి పరిస్థితి ఏర్పడింది. పలు రూట్లలో బస్సులు లేకపోవడంతో ఆర్టీసీ ప్రాంగణం ఖాళీగా కనిపించింది. ప్రయాణికులకు బస్సుల రూట్ల సమయాలను తెలుసుకునేందుకు సమాచార కేంద్రానికి వెళ్లిన వారితో ఆర్టీసీ సిబ్బంది దురుసుగా ప్రవర్తించిన్నట్లు ప్రయాణికులు ఆరోపించారు. ఈ విషయమై భద్రాచలం ఆర్టీసీ డీఎం రామారావును వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులో లేరు.

క్యాలెండర్లు ఆవిష్కరణ

బూర్గంపాడు: ఐటీసీ పీఎస్‌పీడీలో గుర్తింపు కార్మిక సంఘం ఐఎన్‌టీయూసీ 2023 క్యాలెండర్‌ను సోమవారం యూనిట్‌హెడ్ సిద్ధార్థ మొహంతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎన్‌టీయూసీ అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్ మాట్లాడుతు ఐటీసీ కార్మికులకు, ఉద్యోగులకు, యాజమాన్యానికి ఈ ఏడాది మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, ఐటీసీ ఉన్నతాధికారులు శ్యామ్ కిరణ్, రాంబాబు, శైలేందర్‌సింగ్, టీఎస్ భాస్కర్, మారడాన శ్రీనివాస్, నాగరాజన్, విష్ణుదత్, ట్రేడ్ యూనియన్ నాయకులు గాదె రామకోటిరెడ్డి, జీవన్ రెడ్డి, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



బూర్గంపాడు: క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఐటీసీ ఉన్నతాధికారులు, టీఎన్‌టీయూసీ నాయకులు

మణుగూరురూరల్: మండలంలోని పీవీకాలనీ ఐక్యకాపు ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్లను కాలరీ మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లు, ఇంజనీర్లు గట్టుపల్లి కృష్ణారావు, బి.భాస్కర్ చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాలరీ మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కాపు కులస్తులందరూ ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో మణుగూరు మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు వన్నం కృష్ణమోహన్, కార్యదర్శి గాండ్ల సురేష్, ఐక్యకాపు ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊటుకూరు సత్యనారాయణ, మాదాసి అరవింద్, గాండ్ల మల్లయ్య, కిషన్, రాంచందర్, సత్యనారాయణ, రామనర్సయ్య, ప్రవీణ్‌కుమార్, వెంకటేశ్వర్లు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



భద్రాచలం: ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు కేక్ తినిపిస్తున్న కాంగ్రెస్ నాయకులు

భద్రాచలం: టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, డీసీసీ అధ్యక్షుడు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్‌ను కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీ సీతారామ చంద్రస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్, యడవల్లి కృష్ణ, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, నాయకులు సరెళ్ల నరేష్, బోగాల శ్రీనివాసరెడ్డి, వెంకటేష్, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, వివిధ మండలాల నుంచి వచ్చిన కార్యకర్తలు పాల్గొన్నారు.

చర్ల: భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం మండలంలోని కుదునూరు, చర్లలలో టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాదరావు, పార్టీ మండల అధ్యక్షుడు అవుల విజయభాస్కర్‌రెడ్డి నేతృత్వంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్‌తో ఎమ్మెల్యే పొదెం వీరయ్య కలిసి వచ్చి కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో ఎంపీపీ గీదా కోదండరామయ్య, జడ్పీటీసీ సభ్యురాలు ఇర్పా శాంతతో పాటు పలువురు ప్రముఖులు మాట్లాడారు. కార్యక్రమంలో టీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాదరావు, బుడగం శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు కుంజా నాగేశ్వరావు, మడకం పద్మ, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు సోడి చలపతి, యువజన కాంగ్రెస్ నాయకులు కె విజయ కుమార్ నాయుడు, నాయకులు బండారు రామకృష్ణ, గూడపాటి సతీష్‌కుమార్, సాల్మన్‌రాజు, సురేష్‌కుమార్, బాలు తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపాడు: జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో బూర్గంపాడులో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మందా నాగరాజు, పాసికంటి నాగమురళి, పోలుకొండ ప్రభాకర్, లక్ష్మణ్, భజన సతీష్, వెంకటేశ్వర్లు, వెంకటనర్సమ్మ,పద్మ, సంధ్య, మాణిక్యమ్మ, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసాచారికి మంత్రి పువ్వాడ సన్మానం

అశ్వాపురం: వాస్తు శాస్త్రంలో ఇటీవల ఇంటర్నేషల్ డాక్టరేట్ పొందిన మండల పరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన పదిరావూరి శ్రీనివాసాచారిని సోమవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తన క్యాంపు కార్యాలయంలో శాలువా కప్పి సన్మానం చేశారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొంది ఉన్నత స్థానానికి ఎదగాలని మంత్రి పువ్వాడ సూచించారు.

పరీక్ష ప్యాడ్లు పంపిణీ

చర్ల: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న సుమారు 100 మంది విద్యార్థులకు సమురాయ దళపతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, జామెంటరీ బాక్సులను పంపిణీ చేశారు. స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు కొండా చరణ్ ఏతుల మీదుగా వీటిని విద్యార్థులకు పంపిణీ చేశారు. తాను ఇదే స్కూల్‌లో విద్యనభ్యసించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ జనరల్ సెక్రటరీ కౌశిక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, పీడీఎస్‌యూ నాయకులు సతీష్, శివ పాల్గొన్నారు.

మిరియాల పాలు..

భద్రాచలంఅర్బన్: రోటరీక్లబ్ భద్రాచలం శాఖ ఆధ్వర్యంలో సోమవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా 5 వేల మందికి మిరాయల పాలు పంపిణీ చేశారు. కళ్యాణ మడపం రోడ్, రాయల్ ప్యాలెస్ వద్ద ఏర్పాటు చేసిన స్టాల్ ద్వారా మిరియాల పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వీసం వసంత రావు, కార్యదర్శి రమేష్, ప్రోగ్రాం చైర్మన్ అజయ్ కుమార్, ట్రైనర్ నాగేశ్వరరావు, మునికేశవ్, శ్రీమహాలక్ష్మి, వందవాసు శ్రీనివాస్, మధు సూధన్ రావు, చలపతి, నరేందర్‌రెడ్డి, రజని, వాహని పాల్గొన్నారు.

బర్ధన్ ఘన నివాళి

ములకలపల్లి: సీపీఐ జాతీయ నాయకుడు ఏబీ బర్ధన్ ఏడో వర్ధంతి సందర్భంగా పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులర్పించాయి. ములకలపల్లిలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఎండి.యూసఫ్ బర్ధన్ చిత్రపటానికి పూలమాల వేసి, అంజలి ఘటించారు. బర్ధన్ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. సీపీఐ మండల సహాయ కార్యదర్శి నరాటి రమేశ్, వీరూనాయక్, ముస్కురెడ్డి, వెంకటరెడ్డి, బండ్ల భద్రం. మోటా రవి, మేకా నాగరాజు పాల్గొన్నారు.

పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి

భద్రాచలంఅర్బన్: ఆదివాసీ గిరిజనులు తరతరాలుగా సాగు చేసుకుని జీవిస్తున్న పోడు భూములకు హక్కు పత్రాలు అందించాలని టీఏజీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండారు రవికుమార్ కోరారు. ఈ మేరకు భద్రాచలంలో కారం పుల్లయ్య అధ్యక్ష తన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తునికాకు బోనస్ను వెంటనే విడుదల చేయాలన్నారు. ఒక్కో కుటుంబానికి రూ.10వేల నుంచి రూ.50 వేల వరకు వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కారం పుల్లయ్య, సరియం కోటేశ్వరావు, సున్నం గంగ, కోలా ప్రవీణ్, అప్కా రంగయ్య, మచ్చా పుల్లయ్య, కొర్సా రవి తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన వైద్యులు

అన్నపురెడ్డిపల్లి: మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెగ్యూలర్‌గా ఇద్దరు వైద్యులను ప్రభుత్వం నియమించింది. సోమవారం వారు పీహెచ్‌సీలో విధుల్లో చేరారు. పాల్వంచ వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న వైద్యురాలు జి.తన్మయి, గత కొన్ని సంవత్సరాలుగా తాత్కాలికంగా ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ ప్రియాంకలు బాధ్యతలను స్వీకరించారు. రెగ్యూలర్‌గా నియమితులైన వైద్యులకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం వైద్యులు మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎస్ నాగేశ్వరరావు, స్టాఫ్‌నర్స్ నాగమణి, ఎల్‌టీ కిరణ్, ఫార్మాసిస్ట్ ప్రసాద్, ఏఎన్ఎంలు ప్రేమలత, పుష్పజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

చర్ల: మండలంలోని సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ మౌనికకు బూర్గంపహాడ్‌కు బదిలీ అయ్యింది. ఇక్కడ నాలుగున్నరేళ్ల పాటు పని చేసిన డాక్టర్ మౌనిక వైద్యశాల పరిధిలోని ఆదివాసీ గ్రామాల్లో వైద్యసేవలనందించడంలో తనదైన ముద్రను వేసుకోవడంతో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులతో అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందారు. ఈ క్రమంలో పలుమార్లు ఉత్తమ వైద్యాధికారిణిగా కూడా జిల్లా, రాష్ట్ర ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు పొందారు. కాగా సత్యనారాయణపురం వైద్యశాలకు నూతనంగా డాక్టర్ దివ్యనయనను వైద్య ఆరోగ్యశాఖాధికారులు కేటాయించగా ఆమె సోమవారం ఇక్కడ విధులు చేపట్టారు.



దుమ్ముగూడెం: చైతన్యను అభినందిస్తున్న డాక్టర్ బాలాజీనాయక్, సిబ్బంది

దుమ్ముగూడెం: మండలంలోని నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెగ్యులర్ డాక్టర్‌గా రేపాక చైతన్య సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ మధ్యకాలంలో ప్రభుత్వం చేపట్టిన రెగ్యులర్ డాక్టర్ల నియామకాల్లో చైతన్యను నర్సాపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి కేటాయిస్తూ రాష్ట్ర వైద్యారోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ప్రస్తుత ఇన్‌చార్జ్ డాక్టర్ బాలాజీనాయక్ నుంచి పూర్తి స్థాయి బాధ్యతలను స్వీకరించారు. రేపాక చైతన్య గత 4సంవత్సరాలుగా కాంట్రాక్టు డాక్టర్‌గా నర్సాపురం వైద్యశాలతో పాటు వివిధ పీహెచ్‌సీలలో విధులు నిర్వహించారు. చైతన్యను డాక్టర్ బాలాజీనాయక్, సీనియర్ అసిస్టెంట్ పావని, సూపర్ వైజర్లు లక్ష్మి, రాంబాయమ్మా, స్టాఫ్‌నర్స్‌లు భారతి, రమాదేవి, ఫార్మసిస్ట్ హేమా, ఎల్‌టీ శ్రీదేవి తదితరులు అభినందించారు

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

మణుగూరురూరల్: మండలంలోని సాంబాయిగూడెంకు చెందిన సుమారు 100 కుటుంబాల వారు సీపీఐ, సీపీఎం పార్టీలకు రాజీనామా చేసి పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సమక్షాన సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి విప్ బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పాలన సాగిస్తుండగా, పినపాక అభివృద్ధికి తాను శాయశక్తులా కృషి చేస్తున్నాని తెలిపారు. పార్టీ మరింత బలోపేతానికి ప్రతి కార్యకర్తా కృషి చేయాలన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

మణుగూరు మున్సిపాలిటీ పరిధి శేషగిరినగర్‌కు చెందిన తాటికొండ సతీష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈమేరకు రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ నుంచి రూ.5 వేలను సతీష్ కుటుంబ సభ్యులకు విప్ కాంతారావు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మణుగూరు జెడ్పీటీసీ పోశం నరసింహరావు, సర్పంచ్ కాయం తిరుపతమ్మ, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షుడు ముత్యంబాబు, అడపా అప్పారావు, పీఏసీఎస్ చైర్మన్ కుర్రి నాగేశ్వర రావుత తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి ఫ్రీజర్ వితరణ



ఫ్రీజర్ అందజేస్తున్న అసోసియేషన్ బాధ్యులు

భద్రాచలంటౌన్: పట్టణంలోని సరోజమ్మ వృద్ధాశ్రమానికి మానవ సేవ వలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యాన సోమవారం కూలింగ్ శవపేటిక(ఫ్రీజర్)ను సమకూర్చారు. రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేషన్ ఆర్థిక సహకారంతో కొత్తగూడెం విద్యానగర్ శాఖ బాధ్యులు దీనిని అందజేశారని రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు కొల్లు నాగేశ్వరరావు, సురేష్, ఆశ్రమ నిర్వాహకురాలు సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

చెరువుకు మరమ్మతులు



మరమ్మతులు చేయిస్తున్న సర్పంచ్ మల్లారెడ్డి

అశ్వాపురం: మండలంలో సుప్రసిద్ధ సాగునీటి వనరైన తుమ్మలచెరువు తూముల వద్ద నీరు లీకేజీ అవుతూ వృథాగా పోతుండటంతో మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి చొరవ తీసుకుని సోమవారం మరమ్మతులు చేయించారు. తుమ్మలచెరువు నీరు తూముల వద్ద లీకవుతూ వృథాగా పోతుండటంతో రబీ సాగుకు ఇబ్బంది అవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు సమావేశమై చెరువు తూములు మరమ్మతులు చేయాలని తీర్మానం చేసి అధికారులకు విన్నవించారు. అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ఊరవాయి కాలువకు నీరు వృథాగా పోకుండా అడ్డు గోడ కట్టించారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్ట్, విడుదల



అన్నపురెడ్డిపల్లి: పోలీసుల అదుపులో ఉన్న కాంగ్రెస్ నాయకులు

అశ్వారావుపేటరూరల్: టీపీసీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో చేపట్టిన ధర్నా కార్యక్రమానికి తరలివెళ్తున్న స్థానిక ఆ పార్టీ నాయకులను సోమవారం పోలీసులు అరెస్ట్ చేశారు. గ్రామ పంచాయతీలకు కేంద్రం మంజూరు చేసిన నిధులను సర్పంచ్‌లకు తెలియకుండానే రాష్ట్ర ప్రభుత్వం మళ్లించిన వ్యవహారంపై టీపీసీసీ ధర్నాకు పిలుపు నిచ్చిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట నియోజకవర్గం నుంచి ధర్నాకు తరలివెళ్తున్న కాంగ్రెస్ పార్టీ పీసీసీ సభ్యురాలు, ములకలపల్లి జెడ్పీటీసీ సభ్యురాలు సున్నం నాగమణి, స్థానిక పార్టీ నాయకులు తుమ్మా రాంబాబు, పాడియం వెంకటకృష్ణ, నరదల సర్వేశ్వరరావులను స్థానిక ఎస్సై సాయికిశోర్ రెడ్డి అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసి, సొంతపూచికత్తుపై విడుదల చేశారు.

అన్నపురెడ్డిపల్లి: సోమవారం ఉదయమే కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నియంతృత్వపాలన సాగిస్తోందన్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో ఆ పార్టీ నాయకులు వనమాగాంధీ, బాణావత్ భీముడు, ఇనపనూరి రాంబాబు, చల్లా రమేష్ ,గోళ్ల ముత్తయ్య తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందుస్తు అరెస్ట్

ములకలపల్లి: ధర్నాకు బయలుదేరుతున్న పార్టీ నాయకులను స్థానిక పోలీసులు సోమవారం ముందస్తు అరెస్ట్ చేశారు. పేటేటి నర్సింహారావు, పాలకుర్తి రవి, జహీరుద్దీన్, కొప్పుల రాంబాబు, ప్రసాద్, ధర్మారావు, భాస్కర్ తదితరులను ముందస్తు అరెస్ట్ చేసి. పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

చంద్రుగొండ: కాంగ్రెస్ నాయకులను సోమవారం అరెస్టు చేశారు. వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు. అరెస్ట్ అయిన వారిలో జెడ్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డి, కొదుమూరి దయాకర్‌రావు, కేశోబోయిన నర్సింహారావు, అంతటి రామకృష్ణ, మాజీ సర్పంచ్ రుక్మిణి, యండి.అన్వర్, కన్నయ్య, వసీం, రాములు ఉన్నారు.

సామూహిక సత్యనారాయణ వ్రతాలు

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలోని శ్రీ కోదండరామ, రమాసహిత సత్యనారాయణస్వామి ఆలయంలో సోమవారం ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, అధిక సంఖ్యలో దంపతులు హాజరు కాగా సామూహిక వ్రతాలను చేశారు. అనంతరం భక్తులు విశేష ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. అలాగే శ్రీసీతారామ స్వామి వారి ఉత్సవ దివ్య కల్యాణం వైభవంగా నిర్వహించి, స్వామి వారిని ఊరేగించారు. కార్యక్రమాలకు నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వర రావు హాజరు కాగా, స్వామి వారిని దర్శించుకుని వివిధ రకాల పూజలు చేశారు. అనంతరం ఆలయం వద్ద భక్తులకు అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కంగాల పరమేష్, జెడ్పీటీసీ సభ్యురాలు చిన్నంశెట్టి వరలక్ష్మి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మందపాటి మోహన్ రెడ్డి, చందా లక్ష్మీనర్సయ్య, బిర్రం వెంకటేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు రామారావు, ఆకుల శ్రీను, చిన్నంశెట్టి శ్రీనివాసు, శ్రీను పాల్గొన్నారు.



స్వామి వారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు